# కాంగ్రెస్ కోటలో మల్లన్న రగడ

సీఎం రేవంత్‌పైనే విమర్శ
చర్చకు సిద్ధమేనా అంటూ
సవాల్
నన్ను సస్పెండ్ చేసి రేవంత్
తప్పు చేశారన్న మల్లన్న
మల్లన్నపై నేతల మండిపాటు



**హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డిపై కాంగ్రెస్ బహిష్కృత నేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. మల్లన్న వ్యాఖ్యలపై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లన్నకు మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. కార్యకర్తల శ్రమతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కొందరు నేతలు బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలై మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేయలేనిది తాము చేశామని.. అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో పొల్చుకునే స్థాయి మల్లన్నది కాదని చెప్పారు. కులగణనపై అభ్యంతరాలు ఉంటే శాససనమండలిలో మాట్లాడాలని అన్నారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామని.. అది సరిపోదా అని మంత్రి సీతక్క నిలదీశారు. కాగా.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ, జానారెడ్డి, జీవన్ రెడ్డి, వీహెచ్ తదితరులు విడివిడిగా గాంధీభవన్‌లో సమావేశమయ్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తమ అభిప్రాయాలను చెప్పాలని పీఏసీ సభ్యులను మీనాక్షి నటరాజన్ కోరారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్న వ్యాఖ్యలను ఖండించారు. తన ఓటమికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అంటూ మల్లన్న చేసిన వ్యాఖ్యలు కేవలం తన ఉనికి కోసమే అని చెప్పారు. తాను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్ఠానం నిర్ణయమని తెలిపారు. తన గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో శ్రమించారని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే మహబూబ్ నగర్‌లో బీజేపీ గెలిచిందన్నారు. ఎమ్మెల్సీ కవిత జైల్లో ఉండటంతో ఆమెను బయటకు తీసుకు రావడం కోసం బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి అమ్ముడుపోయిందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ లాంటి నేతలు ఎంపీగా పని చేసిన మహబూబ్‌నగర్ సిట్టింగ్ సీట్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీకి మద్దతు ఇచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి నుంచి గ్రామ స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ తన గెలుపు కోసం సమష్టిగా కృషి చేశారని వంశీ చంద్ రెడ్డి పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై జానారెడ్డి స్పందించారు. కులగణన అంశంలో తన పాత్ర లేదని చెప్పారు. మల్లన్న గాలి మాటలు మాట్లాడితే కుదరదని హెచ్చరించారు. తప్పు చేసిన వాడిని క్షమించే గుణం తనదని అన్నారు. తనను ఎవరూ తిట్టిన తాను పట్టించుకోనని చెప్పారు. తీన్మార్ మల్లన్న సమావేశంతో తనకు ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. ప్రత్యేక్ష రాజకీయాలకు తాను దూరం. సలహాలు అడిగితే ఇస్తానని తెలిపారు. పరిపాలన చేసే వారు సైతం అడిగితేనే సలహాలు, సూచనలు ఇస్తానని అన్నారు. తమ నాయకులు తనను విమర్శిస్తే ఖండిస్తాలేరన్నారు. అలాగని సమర్థించడం లేదని చెప్పారు. ఎందుకో వారినే అడిగి తెలుసుకోవాలని జానారెడ్డి అన్నారు. తీన్మార్ మల్లన్న అంశం తనకు సంబంధం లేదని మాజీ ఎంపీ వీ. హనుమంతురావు అన్నారు. పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని మీనాక్షి నటరాజన్‌కు చెప్పానని అన్నారు. ఇవాళ (బుధవారం)గాంధీభవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. మీనాక్షి నటరాజన్ తనను ఏమి అడగలేదని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని మీనాక్షి నటరాజన్‌కు చెప్పానని హనుమంతురావు అన్నారు.


**సీఎం రేవంత్‌తో చర్చకు సై.. మల్లన్న ఛాలెంజ్**

పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారంటూ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. దీనిపై మల్లన్న బుధవారం మీడియాతో మాట్లాడుతూ... తనను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయించి రేవంత్ రెడ్డి చాలా పెద్ద పొరపాటు చేశారని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో.. చూస్తామన్నారు. “నన్ను సస్పెండ్ చేస్తే.. బీసీ ఉద్యమం ఆగిపోతుందన్న భ్రమలోంచి రేవంత్ బయటకు రావాలి. నాలాంటి వాళ్ళు పక్కన ఉండొద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదన్న ఉద్దేశంతోనే కుల గణనను తప్పుగా చూపారు. 90 ఏళ్ళ తర్వాత కుల గణన చేస్తే.. చట్లు కొట్టేటోడు కూడా లేడు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు రెడీ. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ రెడ్డికి నన్ను సస్పెండ్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న రాహుల్ గాంధీ హామీతోనే కాంగ్రెస్‌లో చేరాను. తన పక్కన వారు బానిస మాదిరి బతకాలని రేవంత్ కోరుకుంటారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానం. సొంత మంత్రులకే ముఖ్యమంత్రి పేరు గుర్తుకు రావటం లేదు” ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. 2011లో రాహుల్ గాంధీ చేసిన పనినే తాను చేసినట్లు తెలిపారు. మన్మోహన్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ చించలేదా?.. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక న్యాయం.. మల్లన్నకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం అగ్రవర్ణాలకు మాత్రమే అని వెల్లడించారు. ముఖ్యమంత్రి, మంత్రులు.. కులగణనలో నిర్లక్ష్యంగా పాల్గొన్నారని తెలిపారు. అగ్రవర్ణాలను ఎక్కువ చూపి.. బీసీలను తొక్కి పెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. పదే పదే తప్పులు మాట్లాడుతూ దొరికిపోతున్నారని అన్నారు. ప్లాన్ ప్రకారం కాంగ్రెస్‌ను ఖతం చేసే పనిలో సీఎం రేవంత్ ఉన్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ .. ప్రధాని మోదీ ఒకరికి ఒకరు సహకరించుకుంటు న్నారన్నారు. మల్కాజిగిరి, చేవెళ్ళ, మహబూబ్‌నగర్ ఎంపీలను బీజేపీ గెలవటానికి రేవంత్ సహకరించారని ఆరోపించారు. బలమైన కేసీఆర్‌తో తాను కొట్లాడినప్పుడు రేవంత్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ ఎంపీగా వంశీచంద్ రెడ్డిని. రేవంత్ రెడ్డే ఓడించారన్నారు. మహబూబ్‌నగర్, మల్కాజిగిరి ఎంపీలను గెలిపించుకోలేని రేవంత్ తనను గెలిపించారా అంటూ మండిపడ్డారు. రేవంత్ కూర్చున్న సీఎం కుర్చీకి పునాది పడటానికి తాను కారణమని స్పష్టం చేశారు. “నా రెక్కల కష్టంతోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావటానికి నా పాత్ర కూడా ఉంది. కేసీఆర్ నియంత పాలనలో కాంగ్రెస్‌కు.. నా న్యూస్ ఆఫీస్ గాంధీ భవన్‌గా మారింది. నేను ప్రచారం చేసిన 45 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ 42 సీట్లు గెలిచింది. రేవంత్‌కు నచ్చకున్నా.. 2028లో బీసీ ముఖ్యమంత్రి ఖాయం. హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ లాంటి వాళ్ళకు కాంగ్రెస్‌లో స్వేచ్ఛ లేదు. అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా.. కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషంగా లేరు. గౌడ్ కోటాలో జగ్గారెడ్డి సతీమణికి కార్పోరేషన్ పదవి వచ్చింది. రెడ్డిలు పప్పు, బెల్లం లెక్క కార్పోరేషన్ పదవులు పంచుకున్నారు” అంటూ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు చేశారు. అలాగే సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మల్లన్న ప్రెస్‌మీట్‌కు బీసీ జేఏసీ నేతలు మద్దతు తెలిపారు.



నవభూమి
హైదరాబాద్
06 మార్చి ,2025 గురువారం|పేజీలు:7
www.epaper.navabhoomi.in

# శిరీష మృతి కేసులో విస్తుపోయే విషయాలు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** సింగం శిరీష హత్య కేసులో ట్విస్ట్ నెలకొంది. ఆమె భర్త తన అక్క కోసమే భార్యను హత్య చేశాడు. అక్క మాట వినకుండా ఆమెకు ఎదురు తిరుగు తోందని హత్య చేశాడు. శిరీషకు మత్తుమందు ఇచ్చి.. స్పృహ కోల్పోయిన తర్వాత ఊపిరాడకుండా చేసి భార్యను హత్య చేశాడు. అనంతరం శిరీష గుండెపోటుతో చనిపోయిందని మేనమామకు తెలిపాడు. దీంతో మృతదేహాన్ని అక్కడే ఉంచాలని మేనమామ చెప్పినా వినకుండా అతను వచ్చేలోగా వినయ్ డెడ్ బాడీని తరలిం చాడు. సీసీ కెమెరాల ద్వారా అంబులెన్స్‌ను ట్రేస్ చేసి మేనమామ పట్టుకున్నారు. పోలీసులకు సమాచారం ఇచ్చి మృతదేహాన్ని దోమలపెంట వద్ద పట్టుకున్నారు. మృతదే హాన్ని పోస్టుమార్టం నిర్వహించగా హత్య చేసినట్లు నిర్ధార ణ అయింది. దీంతో పోలీసులు వినయ్‌తోపాటు అతని అక్కను అరెస్టు చేశారు. రాజధాని హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్ పరిధిలో జరిగిన వివాహిత సింగం శిరీష మృతి కేసులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. శిరీషను ఆమె భర్త వినయ్‌కుమార్, ఆడపడచు కలిసి దారుణంగా హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. శిరీష కన్నా ముందు ఇద్దరు మహిళలను పెళ్లి చేసుకున్న వినయ్ కుమార్.. మొదటి భార్యను ఇలాగే హత్య చేయగా, రెండో భార్య అతని వేధింపులు భరించలేక ఇల్లు వదిలి పారిపోయినట్లు పోలీసుల విచారణలో తేలింది. పోలీసు వర్గాలు తెలిపిన సమాచారం ప్రకారం.. శిరీషను కూడా వారు కొంతకాలంగా మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారు. తల్లిదండ్రులు, బంధువుల అండదండులు లేని శిరీష వారి వేధింపులను చాలాకాలం మౌనంగా భరించింది. కానీ ఇటీవల వేధింపులు మరీ ఎక్కువ కావడంతో భర్తతో తరచుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే శనివారం అర్ధరాత్రి శిరీషకు ఆమె ఆడపడుచు సరితకు మధ్య గొడవ తలెత్తింది. ఇద్దరూ ఒకరిపై మరొకరు తీవ్రస్థాయిలో పరుష పదజాలాలతో దుర్భాషలాడుకున్నారు. క్షణికావేశానికి గురైన ఆడపడుచు శిరీషను కొట్టింది. దీంతో శిరీష ఆమెపై ఎదురు తిరగడంతో భర్త వినయ్‌కుమార్ కూడా తన సోదరి సరితకు తోడుగా దాడికి దిగాడు. ఎలాగైనా శిరీష అడ్డు తొలగించుకోవాలని వినయ్, సరిత పథకం వేశారు. అతడు మెడికల్ రిప్రజెంటేటివ్ కావడంతో.. శిరీషకు బలవంతంగా మత్తు ఇంజక్షన్ ఇచ్చాడు. ఆమె మత్తులోకి జారుకున్న తర్వాత గొంతు నులిమి, దిండుతో అదిమిపట్టి ఊపిరాడకుండా చేసి దారుణంగా హత్య చేశారు. ఆదివారం ఉదయం ఏమీ తెలియనట్లు.. అన్న, చెల్లెలు ఇద్దరూ కలిసి శిరీషకు ఛాతీలో నొప్పి వచ్చిందని నాటకం ఆడుతూ ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యులు ఆమెను పరీక్షించి, అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. శిరీష మృతదేహాన్ని వెంటనే దహనం చేసేందుకు.. వినయ్, సరిత కలిసి అంబులెన్స్‌లో వారి స్వగ్రామానికి బయల్దేరు. కానీ, శిరీష మేనమామ మధుకర్ ఫిర్యాదుతో వారి పథకం పారలేదు. పోలీసులు వినయ్‌తో పాటు, అతని సోదరి సరితను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. శిరీషకు తల్లిదండ్రులు లేరని తెలుసుకున్న వినయ్‌కుమార్ ఒక పథకం ప్రకారమే ఆమెను ప్రేమిస్తున్నట్లు నటించి పెళ్లి చేసుకున్నాడు. అతని నేర చరిత్ర గురించి తెలియని శిరీష .. ప్రేమ మైకంలో పడి, తనను పెంచుకున్న తల్లిదండ్రులను కాదనుకొని మరీ వినయ్ కోసం ఇంటి నుంచి బయటకు వచ్చేసింది. కానీ.. పెళ్లయిన కొద్దిరోజుల నుంచే శిరీషను వినయ్ కుమార్, ఆడపడచు సరిత, ఇతర కుటుంబసభ్యులు వేధించడం ప్రారంభించారని.. చివరకు భర్త, అడపడచు కలిసి శిరీషను దారుణంగా హత్య చేశారని పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం

# కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం బీజేపీ కైవసం..

**కరీంనగర్-నవభూమిబ్యూరో:** కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ఎట్టకేలకు ఉత్కంఠ వీడింది. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో అంజిరెడ్డి విజయం ఖరారైంది. అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 63,404 ఓట్లు పడ్డాయి. అంజిరెడ్డి విజయం ఖరారు కావడంతో కౌంటింగ్ హాలు నుంచి నరేందర్ రెడ్డి వెళ్లిపోయారు. కాగా, కరీంనగర్ టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీ వశం అయ్యాయి. మరోవైపు అంజిరెడ్డి విజయంపై ఎన్నికల అధికారులు మరికాసేపట్లో ప్రకటన చేయనున్నారు. కాగా, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్య పోరు నువ్వా, నేనా? అన్నట్లు సాగింది. రెండ్రోజులుగా సాగుతున్న కౌంటింగ్‌తో నేడు విజేత ఎవరనేది తేలిపోయింది. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యా య ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకున్న బీజేపీ.. ఇదే జిల్లాలకు చెందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్నీ సొంతం చేసుకుంది. అయితే ఓట్ల లెక్కింపు రెండ్రోజులుగా ఎంతో ఉత్కంఠను రేకెత్తించింది. మ్మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో ఫలితం తేలకపోవడంతో రెండో రౌండ్ ప్రాధాన్యత ఓట్లు లెక్కించారు. మంగళవారం రాత్రి 12 గంటల వరకూ ఆరు రౌండ్లు లెక్కించగా.. బీజేపీ అభ్యర్థి సి.అంజిరెడ్డి ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేంద ర్‌రెడ్డి కన్నా 6,931 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. వరసగా ఐదు రౌండ్లు ఆధిక్యం కనబరిచిన బీజేపీ.. 6, 7వ రౌండ్లలో మాత్రం వెనకబడింది. ఆరో రౌండ్‌లో నరేందర్‌రెడ్డి 211 ఓట్ల స్వల్ప ఆధిక్యం సాధించారు. ఏడో రౌండ్‌లో నరేందర్‌రెడ్డికి 600 పైచిలుకు ఓట్ల ఆధిక్యం లభించింది.



# ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకున్న బిజెపి అభ్యర్థులు

### ఓబిసి మోర్చా ఆర్ఆర్ జిల్లా అర్బన్ సోషల్ మీడియా కన్వీనర్ అనురాధ బీబీనగర్



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 05-03-25-** ప్రస్తుత ఎమ్ ఎల్ సి ఎన్నికల లొ రెండు స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం పట్ల అనురాధ హర్షం వ్యక్తం చేశారు  అత్తాపూర్ బీజేపీ ఆఫీస్ నాయకులు కార్యకర్తలు సంబరా లు చేసుకోని స్వీట్స్ పంచడం జరిగింది, దేశం మొత్తంలో బిజెపికి మద్దతు పలుకుతున్నారని తెలియజేశారు హస్తినలో రేఖ గుప్తా ముఖ్యమంత్రిగా చేయడం బిజెపి మహిళల పట్ల ప్రాధాన్యతని చూపించింది ప్రస్తుత బడ్జెట్లో 12 లక్షల వరకు టాక్సీ మినహాయింపు దేశంలో మధ్యతరగతి వారికి పెద్ద ఊరటను కలిగించింది కుంభమేళను పెద్ద ఎత్తున నిర్వహించడం ఆధ్యాత్మికతను పెంపొందించుకోవడం  జరిగింది  బిజెపి గొప్పదనానికి నిదర్శనం నరేంద్ర మోడీ నాయకత్వంలో మన దేశం ప్రపంచంలోనే విరాజిల్లుతున్నదని అనురాధ బీబీనగర్  తెలియజేశారు ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి కొమురయ్య విజయ్ కుమార్ సుల్గే వెంకటేష్ అనురాధ బీబీనగర్ తదితరులు పాల్గొన్నారు

# పర్సు పోగొట్టుకున్న వ్యక్తికి తిరిగి అప్పగించిన పోలీస్‌లు




**కూకట్‌పల్లి, మార్చి 05, (నవభూమి ప్రతినిధి) :** పర్సు పోగొట్టుకున్న వ్యక్తికి తిరిగి కేపీహెచ్ బీ పోలీసులు అప్పగించారు. మేడ్చల్ కు చెందిన భూముల ప్రజ్వల్ గౌడ్ ఇటీవల తన పర్సు ఎక్కడో పోగోట్టుకున్నాడు. అట్టి పర్సు హెచ్ఎంటీ హిల్స్ కు చెందిన భూమ విజయ్ కుమార్ కు దొరికింది. దీంతో నిజాయితీతో భూమ విజయ్ కుమార్ అట్టి పర్సును కేపీహెచ్ బీ పోలీసులకు అప్పగించారు. దీంతో పోలీసులు భూముల ప్రజ్వల్ గౌడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పర్సు దొరికినందుకు ఆయన భూమ విజయ్ కుమార్ కు, కేపీహెచ్ బీ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు

# ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తి మృతి: మరో వ్యక్తికి తీవ్ర గాయాలు

**మణుగూరు మార్చి 5 నవభూమి ప్రతినిధి:** ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన అశ్వాపురం మండల పరిధిలోని మల్లెమడుగు గ్రామ శివారులోని మల్లన్న గుడి సమీపంలో జరిగింది. అశ్వపురం తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. మల్లమడుగు గ్రామానికి చెందిన సున్నం బాలరాజు ట్రాక్టర్ డ్రైవర్ విధులు నిర్వహిస్తున్న సమయంలో మంగళవారం రాత్రి ట్రాక్టర్ అదుపుతప్పి చెట్టుకు ఢీకొనగా సంఘటన స్థలంలోని డ్రైవర్ మృతి చెందాడని, మరో వ్యక్తి బండ్ల ముత్తయ్యకు తీవ్ర గాయాలు అయినట్టు తెలిపారు. మృతునికి భార్య, కొడుకు ఉన్నారు. మృతిని భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# కంటోన్మెంట్ అభివృద్ధి నిరంతరం కృషి చేసిన సాయన్న

- సాయన్న సేవలను కొనియాడిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్న సాయన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్
- సాయన్న ఆశయ సాధనకు కృషి చేస్తా  సాయన్న కూతురు  నివేదిత



**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి , మార్చ్ 5 :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో  అందరివాడుగా  పేరు తెచ్చుకొని  పేదల పక్షపాతిగా నిలిచిన మహా నాయకుడు  దిగవంత శాసనసభ్యులు  జి సాయన్న అని  మాజీ మంత్రి  తలసాని శ్రీనివాస్ యాదవ్ కొనియాడారు . బుధవారం సాయన్న 74వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని  సాయన్న శిష్యుల్లో ముఖ్యులైన బోయిన్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి ఎన్ శ్రీనివాస్ రెండోవాడు సిల్వర్ ప్లేట్ కాల్ మీ లో ఏర్పాటు చేసిన  జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని కేక్ కట్ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1994లో దామిద్దరము  ఒకే పర్యాయం  శాసనసభ్యులు ఎన్నికయ్యామని ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గంలో  అన్ని రాజకీయ పార్టీల ప్రజల నాయకుల మన్ననలు పొంది  తిరుగులేని నాయకునిగా  ఎదిగిన సాయన్న సేవలు ఎన్నటికీ మర్చిపోలేనివని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు.  కంటోన్మెంట్లో ప్రతి ఇంటింటా  సాయన్న గుర్తులు ఉన్నాయని  కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ చెప్పారు. సాయన్న జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన  అన్నదాన కార్యక్రమాన్ని అని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ నగర చరిత్రలో కంటోన్మెంట్ నియోజకవర్గంలో  ఐదు పర్యాయాలు గెలిచి  ప్రత్యేక ముద్ర ఏర్పాటు చేసుకున్నారని  చెప్పారు . కార్యక్రమంలో సాయి నా అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

**సాయన్న ఆశ సాధనకు కృషి చేస్తా**

దిగవంత శాసనసభ్యులు  జి సాయన్న  ఆశయ సాధనకు  తమ వంతు కృషి చేస్తానని  సాయన్న కూతురు నివేదిత  చెప్పారు. టికెట్ చౌరస్తాలో హ్యాపీ టీం ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన  కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు . ఈ సందర్భంగా కార్యకర్తల ఉద్దేశించి  సాయన్న సేవలను కొనియాడారు









# ప్రత్యేక రాష్ట్ర సాధనతోనే మండలానికి గోదావరి జలాలు

- తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తోనే సాధ్యం
- రాజీవ్ లింక్ కెనాల్ కోసం కృషి చేసిన మంత్రులకు
- ఎమ్మెల్యే రాందాస్‌కు అభినందనలు తెలిపిన
- తెలంగాణ ఉద్యమ కారులు వేల్పుల నరసింహారావు

**జూలురుపాడు,మార్చి 05 (నవభూమి ప్రతినిధి)** భౌగోళికంగా మండలం సముద్ర మట్టానికి ఎత్తైన ప్రాంతం.సహజ నీటి వనరులు లేక కరువు కాటకాల తో అల్లాడేది.కేవలం వర్షాధార పంటలైన జొన్న, సజ్జా,కందులు,పెసర సాగు చేసేవారు.కాల క్రమంలో బోరు బావులు తో వాణిజ్య పంటల వరి,మిర్చి,పత్తి పంటలు సాగు చేసేవారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పై వివక్షత వలన రాష్ట్రం అన్ని విధాల అన్యాయానికి గురైనది. వాస్తవానికి నాగార్జున సాగర్ జలాలు మండలం ద్వారా సింగభూపాలెం ప్రాజెక్ట్ కు అనుసంధానం కావల్సివుంది కాలేదు. అనంతరం దుమ్ముగూడెం రాజీవ్ సాగర్ ప్రాజెక్ట్ లో సైతం అన్యాయమే జరిగింది.సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలు మండలాన్ని ముద్దాడిన వేళ... నీళ్ళు,నిధులు,నియామకాల కోసం సాగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ కారులు మండలానికి చెందిన వేల్పుల నరసింహారావు బుధవారం నవభూమి ప్రతినిధి తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ ప్రాంతానికి గోదావరి జలాలు రావటానికి ముఖ్య కారణం ముమ్మాటికీ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటేనన్నారు. తెలంగాణ ప్రాంతంలో నీటి పారుదల ప్రాజెక్ట్ లు నిర్లక్ష్యానికి గురైన విషయం యదార్థం.రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేయాలనే ఉద్దేశ్యం తో చేపట్టిన ప్రాజెక్ట లలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటు మానుకోట జిల్లాలో లక్షలాది ఎకరాలకు సాగునీరు కల్పనకు ఏర్పాటు చేసిందే సీతరామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు.మొదలు పెట్టి సుమారు దశాబ్ద కాలం గడచినా నత్త నడకన సాగిన ప్రాజెక్ట్ లు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన లోనే వినియోగంలోకి రావటం సంతోషాన్ని కలిగించిందని అన్నారు.ఉద్యమ కారునిగా జైళ్లు,కేసులు, నిర్బంధాలు ఎదుర్కొన్న నాకు వ్యక్తి గతంగా నాకు గత ప్రభుత్వం అవకాశాలు కల్పించకున్న నేను బాధపడలేదని అన్నారు.ఇచ్చిన మాట కోసం తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన కాంగ్రెస్ పార్టీ రెండు రాష్ట్రాలలో నష్ట పోయింది.దానిని గమనించిన తెలంగాణ ప్రజలు తిరిగి అధికారాన్ని హస్తగతం చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ మూల నినాదం నీళ్ళు, నిధులు, నియామకాల పై దృష్టి సారించి కృష్ణా, గోదావరి నికర జలాల వాటా కోసం డిల్లీ వేదిక కొట్లాడుతున్నరని, నిరుద్యోగుల కు 54 వేల ఉద్యోగాలు భర్తీ చేయటం అభినందనీయం అన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమ కారుల కు ఇచ్చిన హామీలు 250 గజాల ఇంటి స్థలం,పింఛన్,తది తరాలు త్వరలో అమలు చేస్తోందని ఆశిస్తున్నట్లు చెప్పారు. వైరా నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయటం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను అభినందించారు. ఆయన ను బల పరచాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రాజీవ్ లింక్ కెనాల్ ఏర్పాటులో జిల్లా మంత్రుల కృషిని అభినందించారు. అదే సందర్భంలో భూములు ధార దత్తం చేసిన మండల రైతాంగానికి డిస్ట్రిబ్యూటరీ కాలువల ద్వారా సాగు నీరు ఇవ్వాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని కుటుంబ పరంగా వ్యక్తి గతంగా,ఆర్థికంగా నష్ట పోయిన నాకు ఉద్యమ పార్టీ దళితుడిని అయినందున నామినేటెడ్ పదవుల లో తీవ్ర వివక్షత చూపిందని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజా పాలన ఏర్పాటు కోసం శక్తివంచన లేకుండా కృషి చేసిన నన్ను గుర్తించి నామినేటెడ్ పదవుల లో అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలను వేడుకున్నారు

## ఆర్ఎస్ బ్రదర్స్ వస్త్రాలయం ఘనంగా ప్రారంభోత్సవం





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి:** చీఫ్ గెస్ట్ నిధి అగర్వాల్ హాజరైన అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 125 ఎదురుగా ఆర్ఎస్ బ్రదర్ షాపింగ్ మాల్ 05: 02 :25 రోజున ఘనంగా ప్రారంభోత్సవం జరిగినది 13వ బ్రాంచ్‌గా ప్రారంభోత్సవం చేసాము అని యాజమాన్యం వారు తెలియజేశారు ఇది అగర్వాల్ మాట్లాడుతూ ఇంత చక్కటి వస్త్రాలయం ప్రారంభించిన యాజమాన్యాన్ని ముందుగా అభినందిస్తున్నాను నాణ్యమైన వస్త్రాలను అందించుట ఆర్ఎస్ బ్రదర్ ప్రాముఖ్యత అని కస్టమర్స్ కు సరసమైన తరలకు అందించడమే వీరి యొక్క ముఖ్య ఉద్దేశమని కొనియాడారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వినియోగదారులు పాల్గొని వస్త్రాలను కొనుగోలు చేశారు అని తెలియజేశారు

## వేణుగోపాల్ నగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి

### కార్పొరేట్ శాంతి శ్రీనివాస్ రెడ్డి





**అల్వాల్, నవభూమి ప్రతినిధి , మార్చ్ 5 :** 134 డివిజన్ అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వేణుగోపాల్ నగర్ లో పర్యటించారు వారికి కావలసిన మౌలిక వసతులపై చర్చించారు కాలనీలో ముఖ్యంగా మురుగునీరు నిలుచుట పార్క్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయుట పారిశుద్ధ వ్యవస్థపై అధికారులకు విన్నవించుట జరిగింది అల్వాల్ డివిజన్ లోనే ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దే బాధ్యత తనపై ఉన్నదని వాసులకు భరోసా కనిపించారు .ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ పి సాహు రాధాకృష్ణ ,ప్రభ ,సరిత, రవి , డాక్టర్ మిట్టల్ ,ప్రేమ్ కుమార్, అధికారులు డి ఈ ప్రశాంతి ,ఏ ఈ వరుణ్, జలమండలి అధికారి రమేష్ సతీష్, రామారావు తదితరులు పాల్గొన్నారు

# మచ్చ బొల్లారం డంపింగ్ యార్డ్‌ను తరలించాలి





**అల్వాల్, నవభూమి ప్రతినిధి , మార్చ్ 5 :** మచ్చ బొల్లారం డివిజన్ లోని డంపింగ్ యార్డ్ వలన 50 కాలనీల వరకు ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయని, ముఖ్యంగా ఆరోగ్య సమస్యల పరంగా, సాయంత్రం కాగానే దుర్గంధవాసన తో చుట్టుపక్కల కాలనీ వారు బాధపడుతున్నారని, దోమల బెడద ఎక్కువ అవుతుందని, సరి అయిన జీవనం కొనసాగించాలంటే డంపింగ్ యార్డ్ ను వేరే చోటకు తరలించాలని ఆందోళన చెందారు. దాదాపు పది సంవత్సరం లనుండి ఈ బాధలు మమ్మల్ని విడపెడుచుట లేదని నిరసన వ్యక్తం చేశారు .మచ్చ బొల్లారం డివిజన్ సీనియర్ నాయకులు డోలి రమేష్ కాలనీ వాసులకు బాసటగా ఉంటానని తెలియపరిచారు. లేనియెడల నిరసన దీక్షలకు పూనుకుంటామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో నాయకులు పవన్ ,రాజు, ప్రశాంత్ రెడ్డి, సాయి రెడ్డి నగర్ కాలనీ ప్రెసిడెంట్ దిలీప్ ,విజయ్, శ్రీధర్ రెడ్డి, రాజేశ్వరి ,దాక్షాయణి, అనిత ,అర్చన నవ్య శ్రీ, పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చే పూచీ కాంగ్రెస్ ప్రభుత్వానిదే

■ టిపిసిసి ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్





**శామీర్‌పేట, మార్చి 05 (నవభూమి ప్రతినిధి) :** మేడ్చల్ నియోజకవర్గం లో ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చే పూచి కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని టిపిసిసి ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బుధవారం మేడ్చల్ నియోజకవర్గంలోని మూడుచింతలపల్లి మండల కేశవరం గ్రామంలో తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ తో పాటు పలువురు నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల పథకం కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గ్రామంలో రెండు చోట్ల రూ.3.6 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నది ప్రజా పాలన ప్రభుత్వం ఆలోచన అని అన్నారు. ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్ష రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బండి జగన్నాథం, మూడు చింతలపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోనె హనుమంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అనిల్ రెడ్డి, ఉద్దెమర్రి గ్రామ మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్, లబ్దిదారులు పాల్గొన్నారు.

# మహాదేవపురం కమలమ్మ నగర్‌లో సిసి రోడ్లు మంజూరైన కాలనీలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్,- మార్చి 5:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ మహాదేవపురం కమలమ్మ కాలనీ నివాసుల విన్నపం మేరకు 60 లక్షలతో సిసి రోడ్లు మంజూరైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే,కాంగ్రె కూన శ్రీశైలం గౌడ్ ఆయా కాలనీలలో పర్యటించడం జరిగింది. అనంతరం కమలమ్మ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కూన శ్రీశైలం గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. మహాదేవపురం కమలమ్మ కాలనీవాసుల కల నెరవేరింది అన్నారు..నియోజకవర్గం అన్ని డివిజన్ల అభివృద్ధి నా లక్ష్యం అన్నారు. కమలమ్మ కాలనీ వాసుల తరుపున ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్,వెంకట్ రెడ్డి, యాదవరావు, రమణారెడ్డి, శ్రీనివాసరావు, రామచంద్ర రెడ్డి,దిలీప్, ప్రవీణ్, ప్రభాకర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,నవీన్ రావ్, కోటేశ్వరరావు, భాస్కర్, కాంతారావు, నారాయణరెడ్డి, విజయ్, రాజిరెడ్డి, రామకృష్ణ,నాగరాజు, సింహాచలం, మల్లేష్,పార్థసారథి,కృష్ణ గార్లతో పాటు మహాదేవపురం మరియు కమలమ్మ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగాపుడమి గ్రూప్ పాఠశాలల, వార్షికోత్సవ వేడుకలు

## చీఫ్ గెస్ట్ ప్రముఖ సినీ నటుడు సుమన్, లక్ష్మీ వర్మ ఫిలిం యాక్టర్




ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి : ధనుంజయ్ గార్డెన్లో పుడమి విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ నటుడు సుమన్ హాజరై విద్యార్థులకు తల్లిదండ్రులకు మధ్య ఉండే ప్రేమ అనురాగాల గురించి తెలియజేశారు పిల్లల బాధ్యతలను తల్లిదండ్రులు వారు అభివృద్ధిని సాధించేంతవరకు వారికి సహకరిస్తూ ఉండాలి అప్పుడు చెడు ఆలోచనలకు దూరంగా ఉండి సన్మార్గంలో నడవడానికి మంచి మార్గాన్ని చూపిన వారం అవుతాం గొప్ప గొప్ప వ్యక్తులందరూ కూడా పిల్లలతో స్నేహభావంగా ఉండి అభివృద్ధిలోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు విద్యతో పాటుగా సమాజం పట్ల బాధ్యతను గుర్తుంచుకొని జీవనం కొనసాగించాలి సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ విద్యార్థులు చాలా చక్కగా ప్రదర్శించారు వారికి పాఠశాల యాజమాన్యం వారు మెమెంటోస్ సత్కరించారు విశిష్ట అతిథులు రిటైర్డ్ జడ్జి బి మధుసూదన్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ బాల్యం అంటే బాధ్యతలను గుర్తు ఎరుగని జీవితం ఇప్పుడున్న బాల్యం చదువులతో భారంగా మారింది ప్రస్తుత కంప్యూటర్ యుగంలో కిడ్స్ ప్లే స్కూల్ నర్సరీ ఎల్కేజీ ఇలా బాల్యంలోనే బందీలైపోతున్న జీవితాలు వారికి బాల్యంలో అవకాశాలకు దూరమవుతున్నారు ప్రస్తుత పరిస్థితులను అనుసరించి మారాల్సిన అవసరం ఉందని తెలియజేశారు పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్, వెంకట్ కొప్పాకు, డైరెక్టర్ ఆర్ శ్రీనివాస్ యాదవ్, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై నారు ఈ వార్షికోత్సవ నిర్వహించిన పాఠశాల యాజమాన్యానికి తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు

# రూ.700 కోట్ల ఐపీవోకి సంబంధించి సెబీకి డీఆర్హెచ్పీ సమర్పించిన ఎక్సెల్‌సాఫ్ట్ టెక్నాలజీస్ లిమిటెడ్

హైదరాబాద్ 05 మార్చి ( నవభూమి): లెర్నింగ్, అసెస్మెంట్ మార్కెట్పై ప్రధాన దృష్టితో కార్యకలాపాలు నిర్వహిస్తున్న అంతర్జాతీయ వర్టికల్ కంపెనీ అయిన ఎక్సెల్‌సాఫ్ట్ టెక్నాలజీస్ లిమిటెడ్, ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) ద్వారా రూ. 700 కోట్లు సమీకరించేందుకు క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబికి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ని (డీఆర్హెచ్పీ) సమర్పించింది.దీని ప్రకారం రూ. 210 కోట్ల వరకు విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో రూ. 490 కోట్ల వరకు విలువ చేసే షేర్లను ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డర్గయిన పెడాంట టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ధనంజయ సుధన్వ విక్రయించనున్నారు. నికరంగా సమీకరించిన నిధులను, కొత్త భవంతికి సంబంధించి స్థల సమీకరణ, నిర్మాణం కోసంబీ అలాగే ప్రస్తుతం మైసూరులో ఉన్న కేంద్రం అప్‌గ్రేడేషన్ కోసంబీ కంపెనీ ఐటీ మౌలిక సదుపాయాల (సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, కమ్యూనికేషన్స్, నెట్‌వర్క్ సర్వీసెస్) అప్‌గ్రేడేషన్ కోసంబీ ఇతరత్రా అవసరాల కోసం ఎక్సెల్‌సాఫ్ట్ వినియోగించుకోనుంది. మైసూరు కేంద్రంగా ఎక్సెల్‌సాఫ్ట్ గత రెండు దశాబ్దాలుగా వైవిధ్యమైన లెర్నింగ్, అసెస్మెంట్ సెగ్మెంట్లలో టెక్నాలజీ ఆధారిత సొల్యూషన్స్‌ను అందించే కార్యకలాపాలు సాగిస్తోంది. 2024 డిసెంబర్ 31 నాటికి అమెరికా, బ్రిటన్, భారత్, సింగపూర్ తదితర 17 దేశాలవ్యాప్తంగా 71 క్లయింట్లకు సేవలు అందిస్తోంది. 2024 ఆర్థిక సంవత్సరంలో రూ. 198.3 కోట్ల ఆదాయాన్ని, రూ. 12.75 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. ముసాయిదా ప్రాస్పెక్టస్ ప్రకారం, ఈ వ్యాపార విభాగంలోను, ఇదే తరహా వ్యాపార విధానాలు గల లిస్టెడ్ కంపెనీలు గానీ పోటీ సంస్థలు గానీ లేవు. ఈ ఇష్యూకి ఆనంద్ రాఠీ అడ్వైజర్స్ లిమిటెడ్ సంస్థ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజరుగా వ్యవహరిస్తోంది.అరిజెంట్ రిపోర్టు ప్రకారం 2030 నాటికి అంతర్జాతీయ ఎస్ ఏ ఏ ఎస్ మార్కెట్లో వర్టికల్ ఎస్ ఏ ఏ ఎస్ విభాగం వాటా దాదాపు 50 శాతానికి చేరుతుందనే అంచనాలు నెలకొన్నాయి.

# కెన్‌స్టార్ నుండి బీఎల్డీసీ మ్యాక్స్ కూలర్ ఆవిష్కరణ

ఖైరతాబాద్ మార్చి 5 (నవభూమి ప్రతినిధి) స్మార్టర్ సమ్మర్స్ కోసం వినూత్న ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్ గా రమ్య కృష్ణబిభారతదేశంలో బ్రాండెడ్ ఎయిర్ కూలర్ల అగ్రగామి మరో రికార్డు స్థాయి వేసవికి సిద్ధంగా ఉందిబి భారత ఎయిర్ కూలర్ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న కెన్‌స్టార్, తన విప్లవాత్మక కూలింగ్ ఉత్పాదన కెన్‌స్టార్ బీఎల్డీసీ మ్యాక్స్ కూలర్‌ను ఆవిష్కరించింది. కొత్తగా ప్రారంభించబడిన ఎయిర్ కూలర్‌ల శ్రేణిలో మిళితం చేయబడిన ఈ అత్యాధునిక ఆవిష్కరణ, భారతీయ గృహాలకు అత్యుత్తమ సామర్థ్యం, ఎక్కువ జీవితకాలం, మెరుగైన విశ్వసనీయతను అంది%ం%తింది ఆవిష్కరణలో భాగంగా, కెన్‌స్టార్ తమిళం, తెలుగు, కన్నడ సినిమాల్లో తన ఐకానిక్ పాత్రలకు పేరుగాం చిన ప్రముఖ నటి రమ్య కృష్ణన్ తో ఒక ప్రభావవంతమైన ప్రచారాన్ని ప్రారంభిస్తోంది. ఆమెతో పాటుగా టెక్కీ బాయ్ అనే యానిమేటెడ్ ప్రేరేపిత పాత్ర భవిష్యత్ విధానం, వ్యర్థాలను ద్వేషించడం, సామర్థ్యాన్ని సూచించ డం చేస్తుంది. ఈ ప్రచారం పర్యావరణ అనుకూలమైన, తక్కువ ఖర్చుతో కూడుకున్న సాంకేతికతతో తెలి వైన, చల్లని వేసవికాలాలకు బ్రాండ్ నిబద్ధతను చాటిచెబుతుంది. అదే సమయంలో దక్షిణ భారత ప్రేక్షకులతో బ్రాండ్ లోతైన సంబంధాన్ని కూడా బలోపేతం చేస్తుంది. బి ఎల్ డీ సి (బ్రష్‌లెస్ డైరెక్ట్ కరెంట్) టెక్నాలజీని ప్రవేశపెట్టడంతో బిబీఎల్డీసీ మ్యాక్స్ 60% వరకు విద్యుత్ ఆదానులి అందిస్తుంది. ఇది భారతీయ వినియోగదారులకు పర్యావరణ అనుకూలమైన, తక్కువ ఖర్చుతో కూడు కున్న ఎంపికగా మారుతుంది. ఇవి సమర్థవంతమైన తేమ నియంత్రణను కూడా అందిస్తాయి, అన్ని సీజన్ల లో సరైన సౌకర్యాన్ని నిర్ధారిస్తాయి. అల్ట్రా-క్వైట్ ఆపరేషన్‌ను కలిగి ఉంటాయి. ఈ విశిష్టతలన్నీ వీటిని ఇళ్ళు, కార్యాలయాలకు అనువైనవిగా చేస్తాయి. అత్యుత్తమ 5 సంవత్సరాల మోటార్ వారంటీ, 3 సంవత్సరాల పంప్ వారంటీతో ఈ కూలర్లు తీవ్రమైన వేసవి పరిస్థితుల్లో కూడా పొడిగించిన మన్నిక, సుస్థిరమైన పని తీరును హామీ ఇస్తాయి. ఈ సందర్భంగా కెన్‌స్టార్ సీఈఓ సునీల్ జైన్ మాట్లాడుతూ, "నేటి వినియోగదారుల వేగంగా అభివృద్ధి చెందు తున్న ఆకాంక్షలను నెరవేర్చడమే కెన్‌స్టార్ లక్ష్యం" అని అన్నారు. "నేటి వినియోగదారులు అధిక పని తీరును మాత్రమే కాకుండా అధునాతన సౌందర్యం, సాంకేతికతను కూడా కోరుకుంటున్నారు. కెన్‌స్టార్ బ్రాండ్ ఉన్నతమైన నాణ్యత, ఆకర్షణీయమైన డిజైన్, దీర్ఘకాలిక మన్నికను సూచిస్తుంది. మా కొత్త బీఎల్డీసీ మ్యాక్స్ శక్తివంతమైన ఎయిర్ కూలర్లు పరిశ్రమకు, మా కస్టమర్లకు ఒక పెద్ద ముందడుగు" అని అన్నారు.మా బ్రాండ్ ప్రచారకర్త రమ్య కృష్ణన్‌తో కలిసి, టెక్కీ బాయ్ ఈ శ్రేణి కూలర్‌లను వినియోగదారులకు మరింత ఆకర్షణీయంగా మారుస్తుంది. ఇది మా బ్రాండ్ వినూత్న విధానాన్ని బలోపేతం చేస్తుంది. తన ముందు చూపుతో ఆలోచించే మనస్తత్వంతో, టెక్కీ బాయ్ అధునాతన శీతలీకరణ సాంకేతికతను అనుసంధానించ గలుగుతాడు. కెన్‌స్టార్ తాజా ఉత్పాదన విద్యుత్ బిల్లులను అదుపులో ఉంచుతూ వారిని ఎలా చల్లగా ఉంచుతుందో వినియోగదారులకు అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది" అని కెన్‌స్టార్ మార్కెటింగ్ హెడ్ నేహా ఖుల్లార్ అన్నారు. బీఎల్డీసీ మ్యాక్స్ ప్రధాన కేంద్రంగా, కెన్‌స్టార్ టాల్ బాయ్, టాల్‌డి, ఆర్క్ 3%ణ% మరియు మరెన్నింటితో సహా సమగ్ర శ్రేణి ఎయిర్ కూలర్‌లను అందిస్తుంది. ఇవి చల్లదనాన్ని పునర్నిర్వచించడానికి, శక్తి వినియోగాన్ని తగ్గించడానికి, సౌకర్యాన్ని పెంచడానికి సహాయపడుతాయి. ఈ వేసవిలో, కెన్‌స్టార్ మహా డెసర్ట్, డెసర్ట్, పర్సనల్, టవర్, విండో కూలర్‌లను కవర్ చేసే 50ం %ాఖఖ%ల కూలర్‌లను అందిస్తోంది, ప్రతి ఇల్లు మరియు వ్యాపార సంస్థకు సరైన కూలింగ్ ఉత్పాదన అందుబాటులో ఉండేలా చేస్తోంది. కెన్‌స్టార్ తన కొత్త శ్రేణి ఎయిర్ కండిషనర్‌లను ప్రారంభించడం ద్వారా గృహోపకరణాల మార్కెట్లో తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటోంది. రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, వాటర్ హీటర్లు, రూమ్ హీటర్లు, జీవనశైలి ఉపకరణాలతో సహా విభిన్న పోర్ట్‌ఫోలియోలో అధిక-పనితీరు, స్టైలిష్, మన్నికైన ఉత్పత్తులను అందించడంలో బ్రాండ్ నిబద్ధతను ఈ వ్యూహాత్మక చర్య నొక్కి చెబుతుంది.

# కార్మికులకు కనీస వేతనం రూ.26వేలుగా నిర్ణయించాలి:సిఐటియు

కుత్బుల్లాపూర్ - మార్చి 5:(నవభూమి ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి.కాంట్రాక్ట్ కార్మికులు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి. కార్మికులపై అధికారుల వేధింపులు అరికట్టాలి. మార్చి 7వ తేదీ చలో హైదరాబాద్,లేబర్ కమిషనర్ ఆఫీస్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలిఎం చంద్రశేఖర్ సిఐటియు జిల్లా నాయకులు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ కార్మికుల సమస్యలు ఎన్నిసార్లు విన్నవించిన అపరి ష్కృతంగా ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రగతి నగర్ లోని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, మున్సిపల్ కమిషనర్ గారికి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వటం జరిగింది. మున్సిపల్ కమిషనర్ ఎండి సాబీర్ అలీ గారు సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. ఈ సందర్భంగా



సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్, యూనియన్ ఉపాధ్యక్షులు పి. పెంటయ్య మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు నెల మొదటి తేదీ ఇస్తామని అనేకసార్లు వాగ్దానం చేసిన అమలు కావడం లేదు అన్నారు. వేతనాలు పనిచేసిన అన్ని రోజులకు వేతనం పూర్తిగా రావట్లేదు అన్నారు. వేతనంలో కోతలు విధిస్తున్నారని వాటిని తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు. వారాంతపు సెలవులు నాలుగు రోజులు అమలు చేయడం లేదని, కార్మికులతో నాలుగు ఆదివారాలు పనిచేయించుకుంటున్నారు అన్నారు. కనీస వేతనం 26000 నిర్ణయించే వరకు ఆంధ్రప్రదేశ్లోని మున్సిపల్ కార్మికుల వేతనం ?21000 నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారందరికీ మొదటి ప్రాధాన్యతగా ఇవ్వాలని కోరారు. కార్మికుల యొక్క చదువు, నైపుణ్యతను గుర్తించి అర్హతలను బట్టి జవాన్లుగా ,డ్రైవర్లుగా సానిటరీ ఇన్స్పెక్టర్ లుగా ఎమోషన్స్ ఇవ్వాలని కోరారు. పని ప్రాధాన్యత స్వభావాన్ని బట్టి వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లుగా సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు 19500 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రైన్ కోట్లు స్వెటర్లు చెప్పులు సబ్బులు చీపుర్లు కొబ్బరి నూనె ఇతర సామాగ్రి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నాగ శేషు, సత్యనారాయణ, జైపాల్, చెన్నయ్య ,మనీ వెంకటమ్మ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ మున్సిపాలిటీ

# శంబిపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ





కుత్బుల్లాపూర్ - మార్చి 5:(నవభూమి ప్రతినిధి) పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు డి అరవింద్ జిల్లా అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి పాల్గొని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ చేయడం జరిగింది విహెచ్ తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి ముదుప యాదిరెడ్డి పాల్గొని వక్త సందేశం ఇవ్వడం జరిగింది హిందూ ధర్మం పై జరుగుతున్న దాడులు దుష్ట శక్తులను ఎదుర్కోవడానికి హిందూ సమాజ%శీ% సంఘటితం కావాలని భవిష్యత్తు లో దేశాన్ని ధర్మాన్ని కాపాడే పార్టీలకే ఓట్లు వేయాలని హిందూ ధర్మం కోసం శివాజీ పోరాటం ఒక్కొక్క విదేశీ మొగలాయి ముష్కరుల తరిమికొట్టి జయించిన కోటలను ప్రతిభా పటిమ శంబాజీ ప్రాణ త్యాగం ఊరికే పోకూడదు అంటే కులాలు పక్కన పెట్టి హిందూ ఓటర్లు చైతన్య%శీ% కావాలని సూచించారు ఎంపీలు రాజేందర్ , అరవింద్ మాట్లాడుతూ శివాజీ అనే వ్యక్తి లేకుంటే ఈరోజు దేశం ఇంత ప్రశాంతంగా ఉండేది కాదు హిందూ చైతన్యమే పరమావధిగా పనిచేయాలని యువతకు సూచించారు ఈ కార్యక్రమం లో సభాధ్యక్షులు ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవహ క్యాసారం మల్లేష్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి జిల్లా జివిఎస్ లు విగ్నేష్, గిరివర్ధన్ రెడ్డి, ఏ మల్లేష్ యాదవ్,డి శ్యామ్ రావు, కార్పొరేటర్లు రావుల శేషగిరి రావు, భరతసింహారెడ్డి, విజయలక్ష్మి మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ,మాజీ ఎంపీటీసీ జంగారెడ్డి,గోనె మల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నర్సింహా చారీ,ఏ శ్రీనివాస్ యాదవ్,మురళి,ఆకుల విజయ్,వెంకటేష్ నాయక్, భానుగౌడ్, శివ,యశ్వంత్వి గ్రహదాత కార్యక్రమ ఆర్గనైజర్లు క్యాసారం శ్రీనివాస్ యాదవ్, ఎం అతీష్ బాబు, క్యాసారం రాజు క్యాసారం గణేష్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో తదితరులు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - మార్చి 5: (నవభూమి ప్రతినిధి)** గాజులరామారం డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్‌లో దాదాపు 11 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను కల్పించేందుకు గత పదివేల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరచామని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. గత ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, చెట్ల వెంకటేష్, సమ్మయ్య యాదవ్, చిన్న చౌదరి, బోయిని మహేష్, ఇమ్రాన్ బేగ్, హమీద్, శివ నాయక్, ఆసిఫ్, ప్రసాద్, సుభాష్ చంద్రబోస్ నగర్ అధ్యక్షులు పత్తి శ్రీనివాస్, కాలనీవాసులు సౌండ్ శేఖర్, చంద్రశేఖర్ గౌడ్, సాయి చంద్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు



**కుత్బుల్లాపూర్ - మార్చి 5 ( నవభూమి ప్రతినిధి)-** సిఎం . రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ -1 లోని వివిధ కాలనీ నుండి వివిధ పార్టీ వారు డివిజన్ -1 అధ్యక్షులు రాజి రెడ్డి మిత్రబృందం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎక్స్ -మ ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి శరగడం నర్సింగ రావు, డివిజన్ యువజన అధ్యక్షులు గంజి ప్రభాకర్ రావు, ఉపాధ్యక్షులు రాజ్ సురా, జనరల్ సెక్రటరీ ఎ. నవీన్ కుమార్, కృష్ణ చైతన్య, బొగ్గ రెడ్డి, ఎస్ . ఎల్ .వి నరేష్, జైపాల్ రెడ్డి, గంజి కోటేశ్వర్ రావు , వెంకటేశ్వమ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, పద్మ రావు తదితరులు పాల్గొన్నారు

## బాపునగర్‌లో సీసీ రోడ్ల శంకుస్థాపన

### నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ - మార్చి,5:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ పరిధిలోని బాపు నగర్‌లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 24,50,000రూ మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిఅనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెంటయ్య, గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్దయ్య ,ఆగమయ్య, జెస్సి, ఈశ్వర్, వీరేష్ , మల్లికార్జున్ రావు, బాపు నగర్ కాలనీ అధ్యక్షులు జగదీష్ గౌడ్, డివిజన్ నాయకులు ఎండీ . జాకీర్, రాధాకృష్ణ, ఖయుమ్, ప్రదీప్, రాజు గౌడ్ మహిళ నాయకురాలు ఏ -బ్లాక్ ప్రధాన కార్యదర్శి అశ్విని, డివిజన్ మహిళ అధ్యక్షురాలు సుజాత మరియు జ్యోతి, లత, సంగీత, మమత, హైమావతి రెడ్డి, సంగమ్మ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు

## మార్చి నెలాఖరులోపు పీఏం శ్రీ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ప్రతిపాదించిన పనులు పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ డా. శ్రీజ

### పీఏం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం నవభూమి బ్యూరో, మార్చి 05:** మార్చి నెలాఖరు లోపు పిఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ప్రతిపాదించిన పాఠశాల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పీఏం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పీఏం శ్రీ పథకం క్రింద ఖమ్మం జిల్లాలో ఎంపిక కాబడిన పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేసేందుకు కోటి నాలుగు లక్షల 65 వేల 783 రూపాయలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ పాఠశాలల్లో ప్రతిపాదించిన మేరకు మార్చి నెలాఖరు లోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాకు వచ్చిన నిధులను సమర్ధవంతంగా వినియోగించాలని అదనపు కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. పీఏం శ్రీ క్రింద వచ్చిన నిధులు వినియోగిస్తూ పిల్లలకు సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రతి పాఠశాలలో వినియోగించిన నిధులకు సంబంధించి నివేదికలు అందజేయాలని పేర్కొన్నారు. మనకు అందిన నిధులను సమర్ధవంతంగా వినియోగిస్తేనే ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి అదనపు నిధులు వచ్చే అవకాశం ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు.

## కైసర్ నగర్లో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్ మార్చి 5: నవభూమి ప్రతినిధి)-** గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ నందు 22 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. గత 11 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మరిన్ని నిధులు వెచ్చించి అభివృద్ధి పరుస్తామని తెలియజేశారు. అంతకముందు స్థానికంగా గల హనుమాన్ దేవాలయం నందు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం గాజుల రామారం పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా వారికి ఎమ్మెల్యే శాలువా కప్పి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, సమ్మయ్య యాదవ్, చిన్న చౌదరి, బోయిని మహేష్, ఇమ్రాన్ బేగ్, హమీద్, మసూద్, ఆతీఫ్, సాయిబాబా, అజయ్, నయీం, శివ నాయక్, ఆసిఫ్, ప్రసాద్, సౌండ్ శేఖర్, చంద్రశేఖర్ గౌడ్, సాయి చంద్, మహిళా నాయకురాలు మామి, కైసర్ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లాలో క్రయ విక్రయాలు లేక వెల వెల పోతున్న రిజిస్ట్రేషన్ కార్యాలయం

**మేడ్చల్ - మార్చి 5:(నవభూమి ప్రతినిధి)** ఎల్.ఆర్.యస్ ఉంటేనే రిజిస్ట్రేషన్ జరుగుతుందని ఆన్ లైన్ లో చూపించడం వలన రిజిస్ట్రేషన్ లు జరుగక మేడ్చల్, కుత్బుల్లాపూర్ తదితర ప్రాంతాల్లో వెల వేలపోతున్న రిజిస్ట్రేషన్కార్యాల యం.యల్.ఆర్.యస్ దరఖాస్తు చేసుకొని 75? శాతం డబ్బులు కట్టిఉంటేనే రిజిస్ట్రేషన్ లు జరుగుతాయిని ఆన్ లైన్ లో చూపిస్తుంది తద్వారా క్రయ విక్రయా దారులు అయోమయంలో పడ్డారుఒకవేళ కొనుగోలు చేసిన ప్లాటు ఏఫ్.టి.యల్ ఉందా, బఫర్ జోన్ లో ఉందా, కాలువలో ఉందా కూడ తెలియదు ఒకవేళ కొన్న తదుపరి ప్రోసీడింగ్ ఆర్డర్ రానిచో విక్రయదారుడు నగదు తిరిగి ఇస్తాడని చాలామంది అనుమాన పడుతున్నారు కావున ఇట్టి విషయమై సంబంధిత జిహెచ్ఎంసి అధికారులు ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చినచో రిజిస్ట్రేషన్లు జరిగే అవకాశం ఉంది లేనిచో క్రయవిక్రయాలు పడిపోయే అవకాశం ఉన్నందున తక్షణమే స్పష్టమైన హామీ ఇవ్వాలని వినియోగదారులు కోరుకుంటున్నారు



## ఎంపి ఈటలను కలిసిన బిజేపి నాయకులు

**కుత్బుల్లాపూర్ - మార్చి 5 ( నవభూమి ప్రతినిధి)**-జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డితో పాటు కలిసి ఎంపీ ఈటల రాజేంద్రని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి జగదీష్ గుప్తా మంజునాథ్.

## కృష్ణా వేణి టాలెంట్ స్కూల్‌లో ఫైర్ స్టేఫ్టీ అవగాహన కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ - మార్చి 5:(నవభూమి ప్రతినిధి)**రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్లో,కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఫైర్ సేఫ్టీ అవేర్నెస్ గురించి విద్యార్థులకు వివరించిన జీడిమెట్ల స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి అగ్నిమాపక సిబ్బంది. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ స్కూల్ మేనేజ్మెంట్ పాల్గొన్నారు.

## రాయల సుభాష్ చంద్రబోస్ తొమ్మిదో వర్ధంతి సభను విజయవంతం చేయండి

**గుండాల మార్చి 5 నవభూమి:** ప్రతిఘటన పోరాట రథసారధి సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శిగా కేంద్ర కమిటీ సభ్యులుగా కొనసాగి అమృతం పొందిన రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న తొమ్మిదో వర్ధంతి సభను ఈ నెల 11వ తేదీన ఖమ్మం పట్టణంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్టు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ముక్తి సత్యం కోరం సీతారాములు తెలిపారు. బుధవారం గుండాల గ్రామంలో పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రవన్న సారథ్యంలో విప్లవజ బలోపేతంతో పాటు ఏజెన్సీ ప్రాంతంలో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించాలని రెవెన్యూ అమృతం పొంది 9 సంవత్సరాలు అయిందని, రవన్న వర్ధంతి సభలో ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీసం కృష్ణ, యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్య, అశోక్, ఈసం మంగయ్య, బానోతు లాలు తదితరులు పాల్గొన్నారు

## రాజుల దేవరపాడులో ఇందిరమ్మ ఇండ్లకు మార్కింగ్

**ఏర్రుపాలెం,నవభూమి,మార్చి 5 :** మండల పరిధిలోని రాజుల దేవర పాడులో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మంజూరైన ఇడ్లకు గురువారం గృహ నిర్మాణ శాఖ పిడి శ్రీనివాస్ ఎంపీడీవో బి సురేందర్ ల ఆధ్వర్యంలో మార్కింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేసిన రాజులదేవర పాడు గ్రామంలో ముగ్గురు లబ్ధిదారుల ఇళ్లకు అధికారులు,మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి మార్కింగ్ ఇచ్చినట్లు తెలిపారు. పెరుగు శ్రీలత,పొదిల వెంకట్రావమ్మ, లక్కిరెడ్డి కృష్ణవేణిల ఇళ్లకు మార్కింగ్ చేయడం జరిగిందని తెలిపారు.

# దండి భాస్కర్ జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు

■ **రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**

**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 5:** ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల వరంగల్ క్రాస్ రోడ్డులో కామ్రేడ్ దండి భాస్కర్ జ్ఞాపకార్థంగా.. అక్కడి మదీన టెంట్ హౌస్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ కూల్ క్యాన్లతో చలివేంద్రాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. తొలుత అక్కడ ఏర్పాటు చేసిన దండి భాస్కర్ చిత్రపటానికి సిపిఐ శ్రేణులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వేసవికాలం సమీపిస్తున్నందున స్వచ్ఛంద సంస్థలతోపాటు సమాజ స్పృహ కలిగిన ప్రతి ఒక్కరూ చలివేంద్రాల ఏర్పాటుకు చొరవ చూపాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన సిపిఐ నాయకుడు, మదీన టెంట్ హౌస్ యజమాని షేక్ జానీ ని ప్రత్యేకంగా అభినందించారు.



ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి వెంపటి సురేందర్, నాయకులు దండి రంగారావు, వెన్నం భాస్కర్, వెంపటి రాము, రజబెల్లి, లగిశెట్టి రమేష్, బూరెల రాము, ఇమ్మటి వినయ్, వంశీ, పేరాల ఆనంద్, వడ్లకుండ వీరబాబు, శేఖర్, ఏఐవైఎఫ్ యువజన సంఘం సభ్యులు పానమాకుల కృపాకర్, చింతల ఉదయ్, శ్రీరంగం సాయి, షేక్ సోహెల్, వెన్నం విషిధర్ తదితరులు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం

**ఎర్రుపాలెం,నవభూమి,మార్చి 5 :** మండల కేంద్రం ఎర్రుపాలెంలో కాంగ్రెస్ ప్రభుత్వం 50 పడకల ఆసుపత్రి మంజూరు చేసినందుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ22 కోట్ల వ్యయంతో ఆసుపత్రి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందనిఅన్నారు. దీంతో మండలంలోఅత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని చిన్నపిల్లల వ్యాధులకు వైద్యులు, ఎముకల సమస్యలు ,మహిళల ఆరోగ్య సమస్యలకు నిపుణులైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. మండల ప్రజల దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని,ఖమ్మం, విజయవాడకు వెళ్లా ల్సిన అవసరం లేకుండ,



స్థానికంగా మెరుగైన వైద్య సేవలు లభించనున్నాయని అన్నారు. భట్టి విక్రమార్క కృషి ఫలితంగా ఉచితవైద్యం, ఆధునిక భవనం, ఆసుపత్రిలోనే భోజన-వసతి సదుపాయాలు అందనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర సింహారావు, దేవరకొండ శిరీష, అనుమోలు కృష్ణారావు, పంబి సాంబశివ రావు, కడియం శ్రీనివాసరావు, బాబురావు, మల్లెల లక్ష్మణ రావు, షేక్ ఇస్మాయిల్, రాజీవ్ గాంధీ, పసుపులేటి వెంకట నారాయణ, కంచర్ల వెంకట నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ,రైతులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా క్రైస్తవుల ఉపవాస దీక్షలు ప్రారంభం

**ఆళ్లపల్లి మార్చి 5 నవభూమి:** గుడ్ ఫ్రైడే వరకు 40 రోజుల శ్రమల దినాలు కఠినమైనది. విచారణ గురువు ఫాదర్ యాకోబు, పాస్టర్ ఏసుపాదం మండల పరిధిలోని, ఆర్సిఎం, సిఎస్ఐ చర్చిలలోని బుధవారం బస్వ, శ్రమల, పవిత్ర విభూది బుధవారం గడియలను ఘనంగా ప్రారంభించడం జరిగిందని, పునీతులు పౌల్ పేతురు ఆర్సియం చర్చి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు, సిఎస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ గుజ్జర్లపూడి జయమణి ఏసుపాదంలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నేడు క్రైస్తవులకు తపస్సు కాలం, ఉపవాస దీక్షలు విభూది బుధవారం ప్రారంభమై, ఏప్రిల్ 18 వరకు 40 రోజుల లెంట్ డేస్ ఆచరణ విశిష్టత గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగ వరకు, ఈ లోక వ్యామోహాలను త్యజించి, హృదయాలను మనసులను దేవునికి అర్పించుకోవాలని సూచించారు. ప్రతి వ్యక్తి చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తంగా 40 రోజుల కఠిన ఉపవాస దీక్షలు, పుణ్యకార్యాలు, దానధర్మాలు, పాప పరిహారం చేసుకుని, దేవుని నుండి క్షమాపణ పొందుకోవడానికి 40 రోజుల ఉపవాస కాలాన్ని దేవునికి దగ్గరగాను గడపాలని సూచించారు. ఏసుక్రీస్తు చీకటి శక్తులను, మానవ శక్తులను సైతం ప్రార్థన శక్తితో ఎదురు కొన్నారని, ప్రతి క్రైస్తవుడు తనలో ఉన్న అహంభావాన్ని స్వార్థాన్ని గర్వాన్ని అసూయ, పగ, ద్వేషం వదిలి సౌమ్యులుగా



సేవకులుగా సహాయపరులుగా తోటి మానవులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించినట్లు కరుణామయుని క్రీస్తు ప్రభువు బోధనలు సర్వమానవాళికి శిరోధార్యంగా దోహత పడుతుందని, ప్రభువు అనుభవించిన శ్రమలను గుర్తించుకొని, భక్తి భావంతో మెలగడానికి తపస్సు కాలం సంపూర్ణ పరివర్తనకు నిదర్శనంగా మిగిలిందన్నారు. లోక రక్షకుడు ఏసుక్రీస్తు ప్రతి మానవుడికి రక్షణ కవచంగా నిలిచి, మానవులందరి పాప బారాన్ని శిలువ ద్వారా తన మీద వేసుకొని, గొప్ప రక్షణ కవచంగా నిలిచారన్నారు. గుడ్ ఫ్రైడే రోజున శిలువపై మరణించి, మూడో రోజున సజీవుడిగా లేచిన ఈస్టర్ పర్వదినము రోజున మృత్యుంజయుడు క్రీస్తు ప్రభువు సాతాను, సిలువ, మరణంపై గెలిచి స్వేచ్ఛను ప్రసాదించారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ సిస్టర్స్ మేరీ శాంతల్, దామరిస్, మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, ఉపదేశులు నాగేశ్వరరావు, అంతోని, రాములు, ఇవాంజెలిస్ట్ మల్లిపెద్ది ప్రభాకర్, సంఘ నాయకులు నాగేశ్వరరావు, రాంబాబు, రామ్మూర్తి, సెక్రెటరీ కన్నయ్య, ట్రెజరర్ నిట్ట వెంకన్న, జోసెఫ్, చిరంజీవి, కరకపల్లి చంటి సుధాకర్, దాసు, బాబు, సునీత, మమత, పరమ సులోచన, సుగుణ, మంగ, లలిత, జయమ్మ, యేసుమని, తదితరులు పాల్గొన్నారు.